క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన రిటైర్డు ఎంఈవో



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని 46వ వార్డు చోటతలాబ్‌కు చెందిన రిటైర్డు ఎంఈవో కోలా నర్సింలు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆయన నివాసంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు బీఆర్‌ఎస్‌కు చెందిన రాచర్ల శరత్, భగత్ నరేశ్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి ఆయన కండువా పార్టీలోకి ఆహ్వానించారు.

ఇన్‌చార్జి ఎంపీవోగా శ్యాంసుందర్ రెడ్డి



నేరడిగొండ: మండల ఇన్‌చార్జి ఎంపీవోగా శ్యాంసుందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీవో లక్ష్మణ్ డీఎల్‌పీవోగా పదోన్నతిపై నిర్మల్ జిల్లా భైంసాకు వెళ్లారు. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్యాంసుందర్ రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఈనెల 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలోని బీఏ, బీకాం (సీఏ), బీఎస్సీ (బీజడ్సీ), ఎంపీసీఎస్, డాటా సైన్స్ కోర్సులలో పలు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఘనంగా యశ్వంత్‌రావు స్మృతి దినోత్సవం

ఆదిలాబాద్‌రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ పుత్రుడు సూర్యపుత్ర భయ్యా సాహెబ్ యశ్వంత్‌రావు అంబేడ్కర్ స్మృతి దినోత్సవం, ఇవి రామస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్‌లోని అశోక బుద్ధ వీహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దయానంద్, కేంద్రీయ శిక్షక్ కాంతరావు, దయానంద్ కాంబ్లే, కుష్వర్త, బేబీ బాయ్, లలిత పాల్గొన్నారు.

బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక

జైనథ్: మండల కేంద్రంలో బీజేపీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా చిలుకూరి లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామన్న యాదవ్, ఉపాధ్యక్షుడిగా అశోక్ యాదవ్లను ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి సమా రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి కోరారు. నాయకులు రాకేశ్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, పెద్ద లక్ష్మన్న యాదవ్, సత్యనారాయణ, పిడుగు సంతోష్ యాదవ్, సాయికిరణ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలి'

బేల: ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణపెల్లి అంకుష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ జమీల్ అహమ్మద్‌కు వినతిపత్రం అందించారు. బేలలో నిరుపేదలైన ఎస్సీ మాదిగ కుటుంబాలు 70వరకు ఉన్నాయని, ఇందులో సగం మంది గుడిసెల్లోనే నివసిస్తున్నారన్నారు. ఇళ్లు కేటాయించని ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి, నూతన కమిటీని ఎన్నుకోవాలన్నారు. నాయకులు అల్లకొండ భూమన్న, ఎనుగంటి షీలాబాయి, రాజక్క, మంగళ, పార్లవార్ అనిల్, వెంకటి, దీపక్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా గిరిజన విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తుందని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ తెలిపారు. ఓపెన్ వర్సిటీ 500 రూపాయలు ఫీజుతో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు పొందవచ్చన్నారు., ఈ సందర్భంగా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో పీవో కుష్బూ చేతుల మీదుగా ప్రవేశ పోస్టర్ ఆవిష్కరించారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు తమ కార్యాలయాల్లో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆదిలాబాద్‌లో అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి స్వీట్లు పంచిపెట్టారు. ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



కైలాస్‌నగర్: పూలమాల వేస్తున్న కంది శ్రీనివాసరెడ్డి



సాత్నాల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



ఇంద్రవెల్లిలో..



బేల: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



బజార్‌హత్నూర్‌లో..



నార్నూర్‌లో..



భీంపూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



బోథ్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



తాంసి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ లక్ష్మి



నేరడిగొండ: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



ఉట్నూర్‌రూరల్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేడుకలు

వైభవంగా విశ్వకర్మ జయంతి



శోభాయాత్ర పాల్గొన్న నాయకులు

ఆదిలాబాద్/బోథ్: స్వర్ణకారుల సంఘం, విశ్వకర్మ మరాఠి వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో, బోథ్ మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని బుధవారం వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ విగ్రహంతో పట్టణంలో శోభాయాత్ర చేపట్టారు. ఆలయాల్లో హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు మాట్లాడుతూ.. వెనుకబడిన విశ్వకర్మలకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనందించి, ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

ఉట్నూర్‌రూరల్: బీజేపీ ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు.

ఇంద్రవెల్లి: వేలాది మంది ప్రజల వీరోచిత పోరాటం ఫలితంగా నిజాంపాలన నుంచి తెలంగాణకు విమోచనం లభించిందని బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే బాలాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. రజాకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర సాహసోపేతమైనదని కొనియాడారు.

కేంద్రం వైఖరితో పత్తి రైతుల ఆందోళన



పత్తి పంటను పరిశీలిస్తున్న నాయకులు

బోథ్: కేంద్రం ప్రభుత్వం నిర్ణయాలు పత్తి రైతులపై ప్రభావం చూపుతోందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. వర్షాలు, యూరియా కొరతల వల్ల ఇప్పటికే రైతులు నష్టంలో ఉన్నారని, ఇలాంటి సమయంలో విదేశీ పత్తి దిగుమతులు దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయన్నారు. ఆదిలాబాద్‌లో పీడీపీఎస్ అమలైతే రైతులు నష్టపోతారన్నారు. అనంతరం పలువురు రైతుల పత్తి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి పసుల చంటి, ఆత్మ డైరెక్టర్ గంగారాం, అచ్యుతానంద రెడ్డి, సుద్దుల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బహుమతుల ప్రదానం

బోథ్: మండల కేంద్రంలో టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం మండల కేంద్రంలో సన్మానం చేసి బహుమతులు ప్రదానం చేశారు.

బేల ఎంపీడీవో బదిలీ

బేల: స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బేల ఎంపీడీవో ఎస్. మహేందర్‌కుమార్ బుధవారం గాదిగూడ మండలం ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటిదాకా గాదిగూడ మండలం ఎంపీడీవోగా పనిచేస్తున్న శ్రీనివాస్, ఇక్కడికి బదిలీపై వచ్చారు.

బ్యాగులు పంపిణీ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేట్ స్ట్రీట్, యూత్‌ఫర్ సేవ సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు బుధవారం బ్యాగులు పంపిణీ చేశారు.

మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కైలాస్‌నగర్: ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, సంజీవ్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జులను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులను వారి ఛాంబర్లలో కలిసి శాలువాతో సత్కరించారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

బోథ్: బో మండల స్టేట్ టీచర్స్ యూనియన్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రమేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సుమీర్ పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్, ధర్మేందర్ పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

ఆదిలాబాద్‌టౌన్/నార్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హిందీ పాఠశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పద్యాల పోటీలను నిర్వహించారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ఉట్నూర్‌రూరల్: హిందీ దివస్ సందర్భంగా జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానం దక్కించుకున్న సాలెవాడ- కె జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి సంఘ చరణ్‌ను పాఠశాల అధ్యాపకులు అభినందించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సంగీత జాదవ్, రవికుమార్, శ్రీధర్, మనోజ్ రెడ్డి గారు, శేషు రావు పాల్గొన్నారు

ఆపదలో అండగా ఉంటాం

నేరడిగొండ: ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన బొచ్చే ధనరాజ్‌కు మంజూరైన రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తలమడుగు: ప్రజల సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల మంజూరులో లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ రాజ్‌మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఈవో వినోద్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారం కోసమే చరిత్ర వక్రీకరణ

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణలో అధికారం కోసమే చరిత్రను వక్రీకరించి విమోచన పేరుతో రాద్ధాంతం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారి రవికుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

విత్తనమే దిగుబడికి మూలం

గుడిహత్నూర్: విత్తనమే దిగుబడి సాధించేందుకు మూలం అవుతుందని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ కె.రాజశేఖర్, ఎం.రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సీతాగోందిలో ఏర్పాటు చేసిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు.

డీఈవో కార్యాలయంలో పాము హల్‌చల్

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా విద్య శాఖ కార్యాలయంలో బుధవారం పాము హల్‌చల్ సృష్టించింది. కార్యాలయ ఆవరణలోని నిమ్మ చెట్టుపై పాము ఉండటాన్ని ఉద్యోగులు గమనించారు. దీంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. పాము బయటకు వెళ్లడంతో ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

తలమడుగు: మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని బ్లూ భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో తాహసీల్దార్ రాజ్ మోహన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రవీందర్, శేఖర్, రూపేందర్, ప్రవీణ్, సందీప్, తరుణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వంజరి మధును బుధవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన చోళమద్ది నడిపి నర్సయ్య కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబసభ్యులను సైతం ఎమ్మెల్యే పరామర్శించారు.

గంజాయి సాగు కేసులో భూయజమాని అరెస్టు

బజార్‌హత్నూర్: మండలంలోని టెంబి గ్రామ శివారులో సముయుల్లాఖాన్ చేను గంగాపూర్ గ్రామానికి చెందిన బాలేరావ్ అనిల్ కౌలు తీసుకున్నాడు. అనిల్ పత్తి పంటలో 60 గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్‌రావ్, ఎస్సై సంజయ్ కుమార్ తనిఖీలు చేసి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని అనిల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం భూమి యజమానిని కూడా అరెస్టు చేశారు.

కొనసాగుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

ఉట్నూర్‌రూరల్: న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, దినసరి ఉద్యోగులు ఐటీడీఏ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. బుధవారం ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకులు రాజన్న మాట్లాడుతూ.. క్యాటరింగ్ విధానం జీవో నెం. 527 రద్దు చేయాలని, నెలకు రూ. 15,600 వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాథోడ్ బాపురావు, రమేశ్, మానిక్‌రావు, రంజనాబాయి, రంభా, రాజు, రాంకిషన్, తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కిరణ్

ఆదిలాబాద్‌టౌన్: మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆర్పీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా పట్టణ కేంద్రాల్లో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. సమావేశంలో పద్మ, రేవతి, మంజుల, శ్రీవాణి, లత, గీత, షహాన, నిలోఫర్, కార్తీక్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచానని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ప్రజల చిరకాల వాంఛలను నెరవేర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్: తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రెండు ప్రధాన రహదారి పనులకు నిధులు మంజూరయ్యాయని, నేరడిగొండ నుంచి బోథ్ వరకు బీటీ రోడ్డు పునరుద్ధరణ (రెన్యువల్) కోసం రూ. 5 కోట్ల 21 లక్షలు మంజూరయ్యాయినట్లు తెలిపారు. అదేవిధంగా గుడిహత్నూర్ మండలంలోని డొంగ్రగావ్ నుండి మన్నూర్ వరకు, వయా కొల్హారి, శాంతపూర్ మార్గంలో బీటీ రోడ్డు పునరుద్ధరణకు రూ. 4 కోట్ల 40 లక్షలు మంజూరయ్యాయన్నారు.

పరిహారం అందించాలి

తలమడుగు: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కుచులాపూర్ గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఎకరానికి 25,000 చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటేశ్, అభిరామ్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రకాష్, అబ్దుల్లా, ఆశన్న యాదవ్ పాల్గొన్నారు.

'మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి'



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ నగేశ్

ఆదిలాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతోందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానంద్, వేదవ్యాస్, సురేశ్, ఉష్కం రఘుపతి, వేద వ్యాస్, మయూర్ చంద్ర, దినేష్ మటోలియా, సంతోష్ పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ప్రతాప్ యాదవ్, లింగారెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

బోథ్: సొనాల మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు బోరే రవీందర్, జీవీ రమణ, సుభాష్ సూర్య, కానీ మురళి, హరీశ్, శేఖర్, రంజిత్, శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని మోదీ జన్మదిన వేడకలను నిర్వహించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కొత్త శంకర్, నానం రమణ, చట్ల సుఖ్‌దేవ్, చట్ల ఉత్తం, గజానంద్, ఈశ్వర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

భీంపూర్/తాంసి/ నేరడిగొండ/ నార్నూర్/బోథ్: మండలంలోని పీహెచ్‌సీల ఆధ్వర్యంలో స్వస్థ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వైద్యాధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ప్రతీరోజు తినే ఆహారంలో నూనె, చక్కెర పదార్థాలను తగ్గించుకోవాలని సూచించారు. హీమోగ్లోబిన్ స్క్రీనింగ్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ పునఃప్రారంభించాలి



వినతిపత్రం అందజేస్తున్న యువకులు

నేరడిగొండ: ఆధార్ సెంటర్‌ను పునఃప్రారంభించాలని మండల యువకులు కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంఏ కలీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆధార్‌కార్డులో ఉన్న తప్పులు సరిచేయడం, అప్డేట్ చేసుకోవడం, కొత్తగా వివాహమైన వారి ఆధార్ కార్డు బదిలీ చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రజల సౌలభ్యం కోసం మరో ఆధార్ సెంటర్, మీసేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, ఏలేటి మనోజ్ రెడ్డి, బొంతుకుల శ్రీను, కుంచపు గోవింద్, బాక్రే ప్రశాంత్, సురేశ్, తగిరే చందర్ సింగ్ పాల్గొన్నారు.